

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం | 07 | మార్చి | 2023 | పేజీలు : 6


# హోళి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలిః ఎస్పీ



**సూర్యాపేట మార్చి 06 మనం ప్రతినిధిః** నేడు నిర్వహించుకునే హోళి పండుగను ప్రశాంతంగా, ఇతరులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా నిర్వహించుక ోవాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ సూచించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ప్రజలు నిర్వహించుకునే పండుగలు, ఉత్సవాల నిర్వహాణలో పోలీస్ సూచనలు తప్పక పాటించాలని, ఇతరులకు ఎటువంటి గొడవలకు పెట్టుకోవద్దన్నారు. ముఖ్యంగా యువత మద్యం మత్తులో వాహానాలు నడపవద్దని సూచించారు. ఇతరులకు యువత ఆదర్శంగా నిలువాలన్నారు. చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముమ్మరంగా త నిఖీలు నిర్వహించడం జరుగుతుందని తనిఖీలలో మద్యం సేవించి, చట్ట ఉల్లంఘన చేస్తు పట్టు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ర సాయనపూరిత రంగులను వాడకూడదని, సంప్రదాయ రంగులనే వాడలని కోరారు.

**గ్రీవేన్స్ డేకు 11 పిర్యాధులు**

ప్రజ ల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డేను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలు నలుమూలల నుండి 11 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని స్వీకరించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# నేటి నుండి సాగర్ మాత ఉత్సవాలు

**నాగార్జునసాగర్, మార్చి 6 (మనం న్యూస్) :** ప్రశాంతమైన కృష్ణానది తీరాన విజయపురిదక్షిణ సాగర్ మాత పుణ్యక్షేత్రం 1977 సంవత్సరంలో వెలిసినది ఆనాటి నుండి తల్లి సాగరమాత తన సన్నిధికి వచ్చిన భక్తులందరినీ చల్లగా దీవిస్తూ వారి కోర్కెలు తీరుస్తూ వరాల మాతగా అలరారుచున్నది సాగరం మాత సన్నిధిలోఎందరో భక్తులు సేద తీరుతూ ఆహ్లాదకరమైన జపమాల క్షేత్రంలో ప్రార్థనలు చేస్తూ తపిస్తున్నారు. అన్ని మతాలకు చెందిన భక్తులు తల్లి సన్నిధిలో మొరపెట్టి ప్రార్థిస్తూ ఆ తల్లి దీవెనలు పొందుతున్నారు కోరిన వారి కోరికలు తీర్చుతున్న సాగరమాత తిరుణాల మార్చి 7 8 9 తేదీలలో నిర్వహించుటకు ఏర్పాటు చేసి ఉన్నారు భక్తులు ఏలాంటి ఆసౌకర్యాలకు గురికాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసి ఉన్నారు కనుక ఇటువంటి పవిత్రమైన పుణ్యక్షేత్రాలు దర్శించుటకు ప్రజలు అధిక సంఖ్యలో రావాలని గురు శ్రీ పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆహ్వానిస్తున్నారు ఈ కార్యక్రమంలో గురువులు సహాయక గురువులు గుడి పెద్దలు మరియు కతోలిక సంఘం వారు పాల్గొన్నారు



# షీ టీమ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు అవగాహన

– ర్యాగింగ్ చేయడం నేరం

– సామాజిక మాధ్యమాలైన పేస్ బుక్, వాట్స్ అప్,ట్విట్టర్ ల పట్ల జాగ్రత్త

**నల్లగొండ, మార్చి 6 (మనం ప్రతినిధి) :** కామినేని మెడికల్ కళాశాలలో షి టీమ్ వారి అధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్,సైబర్ నేరగాళ్ల పట్ల సామాజిక మద్యమలలో జాగ్రత్తల పట్ల నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నల్లగొండ జిల్లా లో షీ టీమ్స్ బృందాలు బాగా పనిచేస్తున్నాయని, జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ పని చేస్తున్నాయని అన్నారు. ఎవరైనా ర్యాగింగ్ చేస్తే ఈ ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్ట్ 1997 నుండి అమల్లోకి ఉంది అని , ర్యాగింగ్ చట్టప్రకారం ఒకసారి కేసు నమోదైతే 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుంది. ర్యాగింగ్ అనగా వ్యక్తులను, వ్యక్తిని అవమానపరచుట, భయపెట్టి, భయం కలిగేటట్లు చేయుట వారి పట్ల అమర్యాదగా ప్రవర్తించిన. కొట్టడం తదితర అంశాలు ర్యాగింగ్ చట్టంలోకి వస్తాయని తెలిపారు. ర్యాగింగ్ ఒక విష సంస్కృతి దానికి అందరూ దూరంగా ఉండాలని తెలిసీ తెలియని వయసులో సిగరెట్, గుట్కా, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు.ముఖ్యంగా విద్యార్థినులు సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్,వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల పట్ల జాగ్రత్త గా ఉండాలని మారుతున్న కాలానికి అనుగుణంగా రోజు రోజుకు పెరిగిపోతున్న కాలానుగుణంగా ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని,ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు సామాజిక మాధ్యమాలలో మెసేజ్ లు పెట్టీ ఇబ్బందులకు గురి చేస్తే. ప్రతి ఒక్కరూ నిర్భయంగా పోలీసులకు ఫోన్ చేయవచ్చు, పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వవచ్చు, లేదా డయల్ 100, ద్వారా సమాచారం అందించిన తక్షణమే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ ఇంఛార్జి సిఐ రాజశేఖర్ గౌడ్, సిఐ చిట్యాల శివరాం రెడ్డి,నార్కట్ పల్లి యస్. ఐ రామకృష్ణ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. శ్రుతి మహంతి,మెడికల్ సూపరింటెంట్ డా. కాల్ ఎడ్విన్ లుతర్ పోలీస్ కళా బృందం ఏహెచ్‌టీయూ సిబ్బంది మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలిః కలెక్టర్





**సూర్యాపేట మార్చి 06 మనం ప్రతినిధిః** ప్రతి సోమవారం కలెక్టరేట్ కార్యలయానికి సుదూర ప్రాంతాల నుండి ఇక్కడికి ప్రజలు వారి సమస్యల నిమిత్తం వస్తుంటారని, వారి సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే చర్యలు ఆయా శాఖల అధికారులు తీసుకోవాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజావాణిలో అన్ని ప్రభుత్వ జిల్లాల అధికారులు పాల్గొనాలని, ప్రజల నుండి వచ్చే ఆర్జీల ను స్వీకరించి పరిష్కరించే చర్యలను తీసుకోవాలన్నారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 35, గ్రామీణ అభివృద్ధికి 9, ఇతర శాఖలకు సంబంధించి 10 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, హేమంత్ కేశవ్, పిడి కిరణ్ కూమార్, ఆర్డీఓ రాజేంద్ర కూమార్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలిః కలెక్టర్**

ఈ నెల 8 తేదిన నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యలయంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ...... మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించి మహిళా దినోత్సవం రోజున బహుమతులను అందజేయాలని తెలిపారు. జిల్లాలోని 8 ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య మహిళ కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, ఇందులో ప్రతి మంగళవారం మహిళలకు ఉచిత పరీక్షలు నిర్వహించి, తదుపరి చికిత్సను అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే నాలుగు నియోజకవర్గాలలో ఈ కార్యక్రమాలకు స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. అనంతరం మార్చి, ఏప్రిల్ మాసాలలో నిర్వహించే ఇంటర్‌మీడిఎట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.



**ఎండ తీవ్రత ఉన్నందున వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**

రానున్న ఎండ తీవ్రతను బట్టి వైద్యాధికారులు జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పశువుల కొరకు ఏర్పాటుచేసిన నీటి తొట్లలో నీటిని ఎప్పుడు నిలిపి ఉంచాలని, అదేవిధంగా నాటిన మొక్కలను సంరక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్, ఎస్ మోహన్‌రావు, డీఈఓ ఆశోక్, పిడి కిరణ్ కూమార్, డిపిఓ యాదయ్య, డిఐఈఓ కృష్ణయ్య, పోలీస్, మెడికల్, పోస్టల్, ఆర్టీసి, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి కల్యాణంలో పాల్గొన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) :** మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేడుకల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ సురకంటి సతిరెడ్డి, ఎంపీటీసీ సత్యమణి శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

## – బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్..



**బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) :** అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని బీబీనగర్ సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్ అన్నారు. మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. మహిళలు కేవలం కుటుంబ భాద్యతలకే పరిమితం కాకుండా కుటుంబం ఆర్థికంగా ఎదిగేందుకు తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండ..

## – ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలచందర్



**బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) :** అనారోగ్య భారిన పడి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్ అన్నారు. మండలంలోని భట్టుగూడెం గ్రామానికి చెందిన వరికుప్పల శ్వేతకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. ఒక లక్షా 7వేల చెక్కును స్థానిక సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డితో కలిసి సోమవారం భాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలి తండ్రి జంగయ్య మాట్లాడుతూ.. తన కూతురు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి తన సొంత డబ్బులు అందించడంతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ కు సహకరిండం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల పాండు, జొన్నవాడ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

## – పాల్గొన్న ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్.



**బీబీనగర్, మార్చి 6 (మనం న్యూస్) :** మండలం లోని భట్టుగూడెం గ్రామంలో గల ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు చౌటుప్పల్ పరిధిలోని దివీస్ లాబరేటరీ పరిశ్రమ ఆధ్వర్యంలో అందజేసిన స్టీల్ వాటర్ బాటిల్స్ ను సోమవారం ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం మనఊరు-మనబడి కార్యక్రమంలో బాగంగా ప్రాథమికోన్నత పాఠశాలలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గోరుకంటి బాలచందర్, సర్పంచ్ గెగ్గలపల్లి మాధవిపురుషోత్తం రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

## – క్రీడల వలన మానసిక వికాసం శారీరక దృఢత్వం

## – దేవరకొండ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్



**పెద్దఅడిశర్లపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం పట్టణాలకు,ఊరికో ఆట స్థలాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది అని దేవరకొండ శాసన సభ్యులు అన్నారు.సోమవారం పిఏపల్లి మండలం ఘణపురం గ్రామంలో గ్రామీణ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న క్రీడా మైదానం ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... గ్రౌండ్లో రకాల క్రీడలకు కోర్టులు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు. క్రీడల వలన శారీరక దృఢత్వం మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఈ క్రీడా మైదానాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగల ప్రతాప్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వేలుగురి వల్లపు రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్,స్థానిక సర్పంచ్ తోటకురి పరమేష్,శ్రీనివాస్ రెడ్డి,శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,బోడ్డుపల్లి మహేందర్,సుధాకర్ రెడ్డి,ఎర్ర యాదగిరి, కర్ణయ్య,స్వామి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రం



**గుండాల, మార్చి 6 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని ప్రభుత్వ విప్పు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు సోమవారం రోజున మండల కేంద్రంలోని వాసవి గార్డెన్లో నిర్వహించిన బి ఆర్ ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఖలీల్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ భారత దేశంలో నీ 29 రాష్ట్రాలలో అమలుకాని పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు కేసీఆర్ ఆధ్వర్యంలో అమలవు చున్నాయని తెలిపారు రాష్ట్రంలో అమలవుచున్న రైతు బీమా రైతు బంధు కల్యాణ లక్ష్మి ఆసరా పింఛన్లు కేసీఆర్ కిట్ 24 గంటల విద్యుత్తును చూసి పక్క రాష్ట్రాల ప్రజలు తమని తెలంగాణ రాష్ట్రంలో కలపాలని ఆ ప్రభుత్వాలను కోరుచున్నారని అన్నారు కేంద్రం పెంచిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరల ద్వారా నిత్యవసర వస్తువులు పెరిగి ప్రజలకు అధిక భారం కలుగుచున్నదని అన్నారు కరోనా సమయంలో రాష్ట్రానికి ఆదాయం తగిన ప్రజలకు ఏ ఒక్క పథకం ఆపలేదని తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడుపుతున్న కెసిఆర్ ను భారత దేశ రాజకీయాలకు ముందుండాలని ఇతర రాష్ట్రాల నాయకులు కోరుచున్నారని తెలిపారు రాబోయే ఏప్రిల్ మాసంలో రైతు రుణమాఫీ జరుగుతుందని ఇండ్లు లేనివారికి సొంత స్థలంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిదే మూడు లక్షల రూపాయలు అందుతాయని అన్నారు అనంతరం మండలంలోని మాసాన్పల్లి సీతారాంపురం బండ కొత్తపెల్లి అనంతరం పెద్ద పాఠశాల వెల్మజాల గ్రామాల నుండి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సుమారు 1000 మంది ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరినారు ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి రాష్ట్ర గొల్ల కురుమల చైర్మన్ బాలరాజు యాదవ్ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆలేరు మార్కెట్ చైర్మన్ రవీందర్ ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జెడ్పిటిసి గోల్కొండ లక్ష్మి రాములు వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ సర్పంచ్ చిందాం వరలక్ష్మి ప్రకాష్ ఎంపీటీసీ కుంచాల సుశీల మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘ వేణుగోపాల్ గిరి కత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## – ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్

**మునుగోడు, మార్చి 6 (మనం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు.సోమవారం మండలంలోని చల్మెడ గ్రామం లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారందరికీ కంటి పరీక్షలు చేయించుకోవచ్చు అన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి చూపుకు సరిపోయే రీడింగ్ అద్దాలను వెంటనే ఇస్తారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.గ్రామ సర్పంచ్ కర్నాటి మహేశ్వరి ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యులు పగిళ్ల అలివేలు సతీష్ లకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సుమలత రెడ్డి, డాక్టర్, పంచాయతీ కార్యదర్శి, ఎంఎస్ సిసి పాలకూరి అంజయ్య, గ్రామస్థులు పగిళ్ల శ్రీరాములు, మద్ది శంకర్, గాదపాక సుధాకర్, వనం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న దేవరకొండ ఆపద్బాంధవుడు

## పీసీసీ సభ్యులు నేనావత్ కిషన్ నాయక్

**పెద్దఅడిశర్లపల్లి, మార్చి 6 (మనం న్యూస్) :** రంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వదిరెడ్డి కీర్తన తండ్రి మల్లారెడ్డి ఇటీవల రోడ్డు యాక్సిడెంట్ లో గాయాలై హాస్పిటల్లో చికిత్స పొందుతున్నటువంటి కీర్తన విషయాన్ని స్థానికుల ద్వారా ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొని వాళ్ల కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చేపి హాస్పిటల్ ఖర్చులకు రూ.30,000 చెక్కును ఆర్థిక సహాయంగా కీర్తన తండ్రికి ఇచ్చి మానవత్వాన్ని చాటుకున్న దేవరకొండ యువ నాయకులు,పీసీసీ సభ్యులు మరియు జాతీయ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ గారు,ఈ కార్యక్రమంలో అంకురి నరసింహా, మధుకర్ రెడ్డి, చిత్రం రమేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ శాస్త్రీయ నృత్య వైభవ రత్న సువర్ణ కంకణ అవార్డు అందుకున్న నాట్యగురువు తిరుపతి స్వామి



**కోదాడ, మార్చి 6 (మనం న్యూస్)** : రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఉగాది మహోత్సవ సువర్ణ కంకణ అవార్డుల కార్యక్రమం హైదరాబాద్ లోని హరి హర కళాభవన్ లో సినీ హీరో సుమన్,హీరో సాయి కిరణ్ మరియు బ్రహ్మ శ్రీ డా. చాముండేశ్వర మహర్షి చేతుల మీదగా కోదాడకు చెందిన శ్రీ తన్వీ నటరాజ్ డ్యాన్స్ స్కూల్ నిర్వాహకులు నాట్యగురువు తిరుపతి స్వామి ఈ అవార్డు అందుకోవడం జరిగింది.అదేవిధంగా వీరి శిష్యబృందం ప్రదర్శించన నృత్య ప్రదర్శన అందరిని బాగా ఆకట్టుకుంది. ప్రదర్శన చేసిన చిన్నారులు అక్షయ,సాన్విక, లౌక్య, కుసుమ, జాహ్నవి ,మోక్షత లకు సర్టిఫికెట్స్ షిలడ్స్ అందించారు.ఈ కార్యక్రమం లో చిన్నారుల తల్లి తండ్రులు డా.కరుణ కుమార్,డా.శిరీష మరియు శ్రీధర్,రేవతి,కిరణ్మయి,నాగేశ్వరావ,బిందు తదితరులు పాల్గొన్నారు.

## పనామాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ట్రైకార్ చైర్మన్



**త్రిపురారం, మార్చి 6 (మనం న్యూస్)** : నిన్న సాయంత్రం పెద్దవూర మండలం చింతపల్లి స్టేజి వద్ద ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురారం మండలం లక్పతి తండాకు వాసులు మల్లేపల్లి సంతకు వెళ్లి వస్తుంటే ఆటోను లారీ ఢీకొనడం జరిగింది ఆటోలో ప్రయాణిస్తున్న త్రిపురారం మండలం నడిమి తండా సత్యం పహడ్ తండా గ్రామ వాస్తవ్యురాలు దనావత్ పనామాలి భర్త స్వాము, వస్రం తండా/లక్పతి తండా గ్రామ వాస్తవ్యుడు ధనావత్ కోట యాక్సిడెంట్లో దుర్మరణం చెందినారు.. విషయం తెలుసుకొని నాగార్జునసాగర్ కమల నెహ్రూ హాస్పిటల్ వద్దకు వెళ్లి ఆ కుటుంబ సభ్యులు పరామర్శిస్తున్న తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శ్రీ ఇస్లా వత్ రాంచందర్ నాయక్. వారితోపాటు ఆటోలో ప్రయాణిస్తున్న క్షతగాత్రులను పరామర్శించారు.. వారి వెంట నిడమానూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బీఆర్ఎస్ త్రిపురారం మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, త్రిపురారం జడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్, సత్యం పహడ్ తండా సర్పంచ్ లావుడి సేవనాయక్ తదితరులు ఉన్నారు.

## మేజర్ కాల్వలకు నీటి విడుదల చేయాలి



**త్రిపురారం, మార్చి 6 (మనం న్యూస్)** : వరి పొలాలు పొట్ట దశలో ఉండగా నీటి విడుదల ఆన్ ఎండ్ ఆఫ్ పద్దతిలో ఇవ్వడం వల్ల పంటలు ఎండిపోయే పరిస్థితులు ఉన్నాయని తక్షణమే మేజర్ కాల్వలకు నీటి విడుదల చేయాలని త్రిపురారం రైతులు ఎన్ ఎస్పీ కార్యాలయం కు వెళ్లి అధికారులకు పరిస్థితి ని వివరిస్తున్న రైతులు పీ బీ శీను, రవి, శీను, పండు, తదితరాలు ఉన్నారు.

## ఘనంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణం

### – తలంబ్రాలతో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి



**చండూరు, మార్చి 6 (మనం న్యూస్)** : మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం తెల్లవారు జామున స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. తలంబ్రాలకు మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తలంబ్రాలు పోసి కల్యాణ మహోత్సవంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, కౌన్సిలర్ కోడి వెంకన్న, చండూరు మండల అధ్యక్షులు బొమ్మరగోని వెంకన్న, చండూరు మండల పార్టీ యువజన అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, గ్రామ సర్పంచ్ రాములమ్మ సైదులు, చండూరు మండల ఉపాధ్యక్షులు కురుపాటి సుదర్శన్, గుడి చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# డబుల్ ఇండ్ల పంపిణిలో జరిగిన అవకతవకలపై విచారణ జరపాలని ధర్నా

**నల్లగొండ, మార్చి 6 (మనం న్యూస్)** : భారతీయ జనతా పార్టీ నల్గొండ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ చేసి రి సర్వే చేసి అర్హులైన పేద ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయించాలని చెప్పేసి నల్లగొండ పట్టణంలోని 48 వార్డులకు సంబంధించినటువంటి లబ్ధిదారులతో కలెక్టరేట్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని 13వేలకు పైగా దరఖాస్తులు తీసుకొని కొద్దిమందినే అర్హుల్గా ప్రకటించి మిగతా వారిని అనర్హులుగా ప్రకటించడం. ఏ ప్రాతిపదికన వారిని అర్హులుగా ప్రతిపాదించారని చెప్పేసి అధికారుల నిలదీయడం జరిగింది. అధికారుల దగ్గర ఎటువంటి సమాచారం లేదు బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్పిన వారికి మాత్రమే అర్హులుగా ప్రకటించినారు ఎటువంటి గైడ్లెన్స్ లేకుండా అర్హత జాబితాను తయారు చేయడం చూస్తుంటే అధికారులు అధికార పార్టీ నాయకులకు తొత్తుగా పని చేస్తారు అని అర్థమవుతుంది దీనిపై వెంటనే పూర్తి విచారణ జరిపించి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా బిజెపి పట్టణ శాఖ డిమాండ్ చేస్తుంది ఇప్పటికైనా సరైన గైడ్లెన్స్ ని రూపొందించి శాస్త్రీయ పద్ధతిలో అర్హులను ఎంపిక చేసి ఇండ్లు లేని నిరుపేద ప్రజలకు న్యాయం చేయాలనిభారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం కూడా సమర్పించడం జరిగింది ధర్నా కార్యక్రమంలో 48 వార్డులకు సంబంధించిన ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ శ్రీ బండారు ప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షులు వీరెల్లి చంద్రశేఖర్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతేపాక సాంబయ్య గారు,అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి గారు, కౌన్సిలర్లు గుర్రం వెంకన్న బొజ్జ నాగరాజ్ కంకణాల నాగిరెడ్డి దాసరి సాయి, యాదగిరిచారి ,కన్మంతా రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి, ఐతే రాజు సిద్ధూ,పట్టణ అధ్యక్షులు మోరిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆవుల మధు, చర్లపల్లి గణేష్, ఏరుకొండ హరి నరాల శంకర్, అక్కినపల్లి బలరాం, రావిరాల కాశమ్మ ,లక్ష్మి ప్రసన్న,నెవెర్స్ నీరజ, సోమగోని దినేష్, గుండెబోయిన కొండల్, వివిధ మోర్చాల నాయకులు, నల్గొండ పట్టణంలోని 48 వార్డులలో గల డబల్ బెడ్ రూమ్ అర్హులు పాల్గొనడం జరిగింది.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: మాజీ ఎమ్మెల్యే బాలునాయక్

### ....చింతపల్లి మండల కేంద్రంలో జోష్‌గా హాథ్‌సే-హాథ్ జోడో యాత్ర

### ....కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఊంపుంగిన ఉత్సావం



**చింతపల్లి మార్చి 6(మనం న్యూస్)**: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి చెందిందని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చింతపల్లి మండల కేంద్రంలో హాథ్‌సే-హాథ్ జోడో పాద యాత్ర సోమవారం ఉత్సాహంగా కొనసాగింది. ఈ మేరకు చింతపల్లి మండలంలోనీ కాంగ్రెస్‌పార్టీ శ్రేణుల మధ్య యాత్ర జోష్ నింపింది. అంతకు ముందు చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్‌ఇంట్లో కొద్దిసేపు తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నిరుద్యోగులకు ఉద్యోగభృతి, దళితులకు రెండుఎకరాల భూపంపిణీ, రైతులకు రుణమాఫీ, డిండి, ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తి చేయకుండా నియంతృత్వ పరిపాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రతి ఒక్కరూ సైనికూనిల పని చేయాల్సిన సమయం



అసన్నమైందన్నారు. పెట్రోల్ గ్యాస్, డీజీల్ ధరల నియంత్రణలో మోదీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్యాస్‌కు రూ.500, రుణమాఫీ, నిరుద్యోగులకు రూ.5000 అందించి ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటామన్నారు. చింతపల్లిలో పార్టీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, టీపీసీసీ సభ్యులు ఎండి.సీరాజ్‌ఖాన్, డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్, నాయిని మాధవ రెడ్డి, కే.రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నరసింహారెడ్డి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, మాజీ జడ్పీటీసీ హరిలాల్‌నాయక్, ఎంపీటీసీలు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### – ఎంపీపీ భగవాన్ నాయక్



**నల్లగొండ, మార్చి 6 (మనం న్యూస్)** : నేతాపురం,మేగ్యా తండా గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమము సోమవారం ప్రారంభించడం జరిగింది. నేతాపురం గ్రామంలో తిరుమలగిరి ఎంపీపీ భగవాన్ నాయక్ గారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి స్పష్టమైన కంటి చూపు అందించాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమం ప్రజలకు అందుబాటులో కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి అద్దాలు, మందులు మరియు శస్త్ర చికిత్స చేసేందుకు ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో రావడం అభినందనీయంవని మాట్లాడారు.. ఈ కార్యక్రమమును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని ఆయన మాట్లాడారు. మరియు మెగ్యా తండా గ్రామంలో సర్పంచ్ కేతావత్ సాజి భిక్షు నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేతాపురం సర్పంచ్ బాసిరెడ్డి కుమారి వెంకట్ రెడ్డి. ఎంపీటీసీ బాసిరెడ్డి భార్గవి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కాశయ్య కార్యదర్శి రామకృష్ణ సబ్ ఏఎన్ఎం సెంటర్ కే సరిత, స్వరూప ,సోమయ్య మరి ఆరోగ్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

# అనాధ బాలికకు ఆర్దిక సాయం అందజేత



**పెన్‌పహాడ్, మార్చి06(మనం న్యూస్)ః** మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన అనాధ బాలిక అంతేన పూజకు తల్లిదండ్రులు ఎవరు లేకపోవడంతో ఆచిన్నారికి నేను ఉన్నానని ముందుకు వచ్చిన ఆదే గ్రామానికి చెందిన బైరెడ్డి విజయమ్మనాగార్జురెడ్డి దంపతులు వారి కుమారుడు బైరెడ్డి సుష్మా బైరెడ్డి వివేక్‌రెడ్డిల సహాయ సహకారంతో సోమవారం శ్రీసీతారామంజనేయ దేవాలయం 40వేల రూపాయాల చెక్కును అనాధ బాలికకు అందజేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ మేము చేసిన చిరు సాయంతో అనాధ బాలిక పై చదువులు చదువుకొని ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని ఆశించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ మామిడి మైసయ్య, దేవాలయ అర్చకులు నాగరాజుశర్మ, వార్డు సభ్యులు జినుకల నాగార్జున, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఒంటెద్దు ఆదర్శరెడ్డి సామ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు విద్యార్దులు సంసిద్దం కావాలి



**పెన్‌పహాడ్, మార్చి06(మనం న్యూస్)ః** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్‌పహాడ్ నందు మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలల పదవ తరగతి విద్యార్దులకు పబ్లిక్ పరీక్షలకు సంసిద్దులుగా చేయడం కోసం ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. జడ్పీహెచ్‌ఎస్ పెన్‌పహాడ్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న అధ్యక్షతన మండల విద్యాదికారి ఎన్ రవి ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్దులు పరీక్షలు రాయబోయే విధానాన్ని గుర్చి వారికున్న సందేహాలను నివృత్తి చేయడం కోసం భయాన్ని ఆందోళన తొలగించడం కోసం మండలంలో ఏడుగురు ఉపాధ్యాయుల చేత, తెలుగు, హిందీ, ఆంగ్లము, గణితము, భౌతిక రసాయన శాస్త్రము, జీవశాస్త్రము,సాంఘీక శాస్త్రము, మొదలకు సబ్జెక్లు మీద సభ్యులందరికి విద్యార్దులందరికి ప్రశ్నాపత్రాల సరిళిని గురించి మరియు సులభతరమైన ప్రశ్నలు కఠినమైన ప్రశ్నలకు ఎలా జావాబు రాయాలో ఎక్స్పర్ట్ టీచర్ల ద్వారా విద్యార్దులు వివరించడం జరిగింది. విద్యార్దులు బాగా చదువుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వివిధ విషయ ఉపాధ్యాయులు కృష్ణయ్య, జాన్ షరీప్, ప్రభాకర్, గుండా వెంకటేశ్వర్లు, జమాల్, షరీప్, ఉపేందర్, కృష్ణప్రియ, మరియు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఆసియా జబీన్ పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్



**తుంగతుర్తి, మార్చి06(మనం న్యూస్)ః** తుంగతుర్తి మండల కేంద్రంలోని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కేక్‌కట్ చేసి మిఠాయి పంచుకున్నారు. ఈసందర్బంగా గోపగాని రమేష్‌గౌడ్ మాట్లాడుతూ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో దేవుని ఆశీస్సులతో వర్దిల్లుతూ ఎన్నో ఉన్నత పదవులు ఆధిరోహించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోదాటి సుధాకర్‌రావు, డైరెక్టర్లు మొగలగాని వంశీగౌడ్, ఉప్పుల నాగమల్లు, శ్యాంసుందర్, గోపగాని వెంకన్నగౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటేష్, సైదులు, రాంబాబు, ఎల్లయ్య, అనిల్, శ్రీను, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**జాజిరెడ్డిగూడెం, మార్చి 06 (మనం న్యూస్)ః** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాజిరెడ్డిగూడెం ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం పరిధిలో కుంచమర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు, టీం సభ్యులు వెన్నల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, పల్లెల లక్ష్మణ్, గజ్జి మంజుల, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెరుకు సుధాకర్‌కు క్షమాపణ చెప్పాలి

**తిరుమలగిరి, మార్చి06(మనం న్యూస్)ః** భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన కాంగ్రెస్ పార్టీకి చెందిన బడుగు బలహీన వర్గాల నాయకుడు చెరుకు సుధాకర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో బీసీ నాయకులు, సామాజిక నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెరుకు సుధాకర్ కొడుకు ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లుగా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు వ్యాఖ్యలు వెనుకకు తీసుకొని క్షమాపణ చెప్పాలన్నారు. ఈసమావేశంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోత్తగట్టు మల్లయ్య, ఎం.ఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమయ్య, జంబుద్వీప జనసమితి రాష్ట్ర



కన్వీనర్ పత్తేపురం యాదగిరి, యూటీఎఫ్ నాయకులు కిష్టునాయక్, శ్రీనునాయక్, బీసీ నాయకులు గాదరబోయిన లింగయ్య, అంబటి మహేష్‌గౌడ్, పోరెళ్ల విప్లవ్, చిత్తలూరి కృష్ణమూర్తి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్దులలో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయాలి

**జాజిరెడ్డిగూడెం, మార్చి06(మనం న్యూస్)ః** విద్యార్దులలో ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీయాలని దిశ ఫౌండర్ గొల్లబోయిన అంబేద్కర్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్దినీ విద్యార్దులకు దిశ రూరల్‌డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఆసంస్థ ఫౌండర్ గొల్లబోయిన అంబేద్కర్ సారధ్యంలో జలసాధన సమితి వ్యవస్థాపకులు దుశ్చర్ల సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్దులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలను ఆదిరోహించాలన్నారు. చిత్రలేఖనం మొదటి బహుమతి నకుల్‌రాజ్, వ్యాసరచన కాగితాల అక్షరజ్వాల, గెలుపొందిన విద్యార్దులు పాక మాధవి, లోడే అక్షిత్, మనోజ్‌కుమార్, సన్ని, బోయపల్లి అంజలి, బోయపల్లి చందన,



క్విజ్, డ్యాన్స్, పాటల పోటీలలో పాల్గొని విద్యార్దులందరికి బహుమతి ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈవో బి.బాలునాయక్, పాఠశాల హెచ్‌ఎంలు తబిత, సుధాకర్, ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, దడిపెల్లి వెంకట్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అలరించిన సత్యహరిచంద్ర నాటకం



**గరిడేపల్లి, మార్చి 6, మనం న్యూస్ః** మండల పరిధిలోని కీతవారి గూడెం గ్రామంలో ఆదివారం రాత్రి రంగస్థల కళాకారుల చే నిర్వ హించిన సత్యహరిచంద్ర నాటక ప్రదర్శన అహూతులను అలరించింది. ఈ ప్రదర్శనలో అడవి సీను, వారణసిసీను, కాటి సీను దృశ్యాలను కళాకారులు అద్భుతంగా ప్రదర్శించారు. గ్రామపెద్దలు కళాకారులను పూలమాల, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు గుండు వెంకటేశ్వర్లు, షేక్. ముస్తాఫా, సైదా, హుస్సేన్, గండు సైదులు, యోగానందరెడ్డి, జానీమీయా, విజయరాణి, రామ్‌చరణ్, శివరాంనాయక్, అశ్వీని, కోటేశ్వర్‌రావు, విజయ, రాణి, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణకే షీ టీమ్స్

**పాలకీడు,మార్చి6,మనంన్యూస్ః** మహిళల రక్షణకే షీ టీమ్స్ పనిచేస్తాయని ఎస్ఐ సైదులు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినివిద్యార్థులకు సైబర్‌నేరాలు, మహిళల, పిల్లల భద్రత, మానవఅక్రమ రవాణ అంశాలపై పోలీస్ కళాబృంధం షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ... విద్యార్థులు చేడు వేసనాలకు దూరంగా ఉండాని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. అపరిచిత వ్యక్తులు, అనుమానస్పధ సంఘటనలు మీ దృష్టికి వస్తే 100కు డైల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ పాండునాయక్, పాఠశాల హెచ్‌ఎం.బాలు, సిబ్బంది శివరాం, వెంకటేశ్వర్లు, ప్రేమ్‌కుమార్, రవి, జానీపాషా, కళాకారులు ఎల్లయ్య, గోపయ్య, చారి, గురులింగం, నాగార్జున, కృష్ణ, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరపతమ్మ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

## – బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



**చింతలపాలెం,మార్చి6,మనంన్యూస్ః** మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమైనాయి. తెల్లవారు జామున వేధపండితుల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి పంచామృతాభిషేకాలు ఘనపూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం, రాష్ట్ర స్థాయి ఎద్దుల పంద్యాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తిరుపతమ్మ చల్లటి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**పాలకీడు/ గరిడేపల్లి, మార్చి 6, మనం న్యూస్:** మండల అభివృద్ధికి ఎంపీ ఉత్తమ్ కుమార్ఎడ్డి సహకారంతో మంజూరైన నిధులతో సోమవారం మండల కేంద్రంలో రూ. 8లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు పనులను గ్రామసర్పంచ్ బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్రెడ్డితో కలిసి ఎంపీపీ భూక్య గోపాల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలకు కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్న ఎంపీ ఉత్తమ్కుమార్రె డ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెట్టెతండా సర్పంచ్ మాలోత్ మోతీలాల్నాయక్, ఎంపీటీసీ మీసాల ఉపేందర్,గ్రామకార్యదర్శి జ్యోతి, నాయకులు పాల్గొన్నారు.



**గరిడేపల్లిలో....**

మండల పరిదిలోని కట్టవారిగూడెం గ్రామంలో ఎంపీ ఉత్తమ్కుమార్రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 5లక్షల ఈజీఎస్ నిధులతో సీసీరోడ్డు పనులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్రెడ్డి, ఎంపీటీసీ సందీప్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల అపర్ణ, ఉపసర్పంచ్ గందె ఉపేందర్రావు, నాయకులు వినోద, కోటేశ్వర్రావు, ఉమ, వెంకటేశ్వర్లు, సత్యమయ్య, వెంకటయ్య, అప్పయ్య, శ్రీనివాస్రావులు పాల్గొన్నారు.



# కొండమడుగులో పర్యటించిన త్రిపుర మాజీ సీఎం విప్లవ్ కుమార్..

**బీబీనగర్: మార్చి6, (మనం న్యూస్) :** త్రిపుర మాజీ ముఖ్యమంత్రి విప్లబ్ కుమార్ రాష్ట్ర పర్యటనలో భాగంగా తెలంగాణలోని పేద ప్రజలు పడుతున్నటువంటి బాధలు తెలుసుకోవడానికి సోమవారం కొండమడుగు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిరుపేద కుటుంబం అయినటువంటి పంజాల రామచంద్రయ్య ఇంట్లో భోజనం చేసి, గ్రామంలో పేదలు పడుతున్నటువంటి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడెం లతారాజేష్ బాబు, ఉపసర్పంచ్ రంగ కృష్ణవేణిగోపాల్ గౌడ్, నాయకులు కాసుల అంజి గౌడ్, గంజి సాయి, తోట మహేష్, శేషుబాబు, దేశం శ్రీనివాస్ గౌడ్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.







# పేకాట ముఠా పోలీసులకు పట్టివేత

**మాడుగులపల్లి మార్చి 6 ( మనం న్యూస్ ) :** మాడుగులపల్లి మండల ఊరు శివారులో సోమవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మాడుగులపల్లి గ్రామ శివారులోని దేవి రెడ్డి, గోపాల్ రెడ్డి బత్తాయి తోటలో అందర్బా ర్, పేకాట, ఆడుతున్నారని ఎస్సై కైగూరి నరేష్ కి సమాచారం రాగా తన పోలీస్ బృందంతో అట్టి స్థావరంపై దాడి చేసి పేకాట రాయుళ్లని పట్టుకున్నారు. జే వెంకన్న, ఏ లక్ష్మారెడ్డి ,పి సైదులు, ఎస్ ప్రకాష్, ఎస్కె చాంద్ పాషా, టి వెంకన్న, నాగరాజు, లను పట్టుబడేసి వారి దగ్గర ఉన్న 17660 రూ, నగదు మరియు ఐదు సెల్ ఫోన్లు నాలుగు మోటర్ సైకిల్ పట్టుపడేసి పిఎస్ తీసుకొచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు. ఎస్సై కైగూరి నరేష్ మాట్లాడుతూ ఎవరైనా సరే చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై పేకాట లాంటి మరియు బెట్టింగ్లకు పాల్పడితే వారి మీద కఠిన చర్యలు తప్పవు అని తెలిపారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే నోముల భగత్

**అనుముల, మార్చి 6(మనం న్యూస్) :** అనుముల మండలం, పాలెం గ్రామం లో గంగమ్మ తల్లి జాతరకు గ్రామస్తుల ఆహ్వానం మేరకు నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కరాకుల వెంకటేశ్వర్లు,సర్పంచ్ లు బిళ్ళకంటి లక్ష్మి శ్రీను, ధర్మారెడ్డి, చింతకాయల వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షుడు కాట్నం నాగరాజు గౌడ్,సర్పంచ్ పగిల్ల వెంకటమ్మ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు కాట్నం నాగరాజుగౌడ్,మండల కోశాధికారి గౌరు సాయి, నాయకులు జక్కల శ్రీను, కాట్నం సైదులు, గ్రామ యూత్ అధ్యక్షులు చింత కాయల సాయి, బ్రమ్మచారి, తెల్కపల్లి సాయి ప్రసాద్, జక్కల రమేష్, కాట్నం కోటేష్, తదితరులు పాల్గొన్నారు.



# మహిళల సంక్షేమానికి పెద్దపీట: ఎమ్మెల్యే రవీంద్రకుమార్

**చింతపల్లి మార్చి 6(మనం న్యూస్):** మహిళల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వవ పెద్దపీట వేస్తోందని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల కేంద్రంలోని సాయిసుమంగళీ గార్డెన్స్లో మహిళ(టీచర్లకు)ప్రతిభ పురస్కారాలు సోమవారం అందజేశారు. నేటి సమాజంలో మహిళల పాత్ర ఎంతో ప్రాముఖ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్, నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ చైర్మన్, జడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, చెట్టిపల్లి కిష్టమ్మ రాములు, గొడకొండ్ల గ్రామసర్పంచ్ కొండూరి శ్రీదేవి, ఐసీడీఎస్ సీడీపీవో లావణ్యకుమారి, ఎంపీడీవో రాజు, సూపర్వైజర్లు,టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలి

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధ్వజం

## ....ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం-ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలి

**చింతపల్లి మార్చి 6(మనం న్యూస్):** ప్రజా సంక్షేమాన్ని విస్మరించి రాజకీయలబ్ధి కోసమే కాలయాపన చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను భూస్థాపితం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. హాథ్ సే-హాథ్ జోడో పాద యాత్రలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని వేములవాడ వరకు ఆదివారం కొనసాగుతుంది.ఈ పాదయాత్రకు దేవరండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై నిప్పులుచేరిగారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు ఇష్టారాజ్యంగా పెంచడం ద్వారా సామాన్య, మధ్యతరగతి ప్రజలుఎలా బతకాలని ప్రశ్నించారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేయకుండా పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని వారు దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియాగాంధీ కృషితో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే...కేసీఆర్ తెలంగాణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీఫ్లోర్ లీడర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు శోభా ఏవీ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జల నర్సింహా రెడ్డి, టీపీసీసీ నాయకులు ఎండి.సీరాజ్ ఖాన్, మాధవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వర్ రావు,చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహణాధ్యక్షుడు గుండ్లపల్లి నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.



# 21వ వార్డులో ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పర్యటన

**ఇల్లందు, మార్చి 6 (మనం న్యూస్) :** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 21వ వార్డులో ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్.వార్డులో కలియ తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ రోడ్లను డ్రైనేజీలను పరిశీలించి నూతనంగా సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్.వార్డులో విద్యుత్ ,డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని ప్రజలుఎమ్మెల్యేహరిప్రియనాయక్.కి,విన్నవించారు.,ఇప్పుడిప్పుడే గౌరవ మంత్రివర్యులు కేటీఆర్ సహకారంతో ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని, మరికొంత అభివృద్ధి కొరకు 50 కోట్ల నిధులు సిద్ధంగా ఉన్నాయని వాటితో నూతనంగా సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తామని ముఖ్యంగా పరిసరాలు శుభ్రంగా ఉండటంతో రాబోవు కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి ముందస్తు చర్యలు చేపడుతున్నామని వివరించారు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలిపారు.అధికారులు ప్రజల సమస్యల విషయంలో ఏ మాత్రం అలసత్వం వహించవద్దని, వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆదేశాలు జారీ చేశారు ..ఈ వార్డుల పర్యటన కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ. నాయక్ తో పాటు,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్రావు. ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష. స్థానిక వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత ఇల్లందు మున్సిపల్ కమిషనర్ అంకుశవాలి , ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి, ఇల్లందు మునిసిపల్ పాలకవర్గ కౌన్సిలర్స్, కొక్కు నాగేశ్వరావు. , తోట లలిత శారద, గిన్నారపు రజిత, చీమల సుజాత, కొడకంచి పద్మ, సంద బిందు,పోబోలు స్వాతి ,చీమల సుజాత ,బి ఆర్ యస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ , హరిహర క్షేత్రం ఆలయ చైర్మన్, ఎల్ కృష్ణ , ఇల్లందు పట్టణ కమిటీ, ఎస్ కే యాకూబ్, ఈసం నరసింహారావు, వీరస్వామి ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి,బోపి భాగ్యలక్ష్మి, మదర్ బి, ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి సాతాలహరికృష్ణ. యువజన నాయకులు యాకూబ్, ప్రజాప్రతినిధులు, విభాగం, యూత్. విభాగం, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ అధికారులు,ఉన్నారు.